# కేకే వ్యాఖ్యలు సిగ్గుచేటు



తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

- మైనార్టీ ఎన్నికలపై అవగాహన లేకుండా విమర్శలు సరికాదు
- మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ చేసిందేమీలేదు
- బీఆర్ఎస్ పార్టీతోనే సమగ్రాభివృద్ధి
- కేకే మహేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ మైనార్టీల ఆగ్రహం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 17: హైకోర్టు న్యాయవాది అయిన కేకే మహేందర్‌రెడ్డి సిరిసిల్ల మజీద్ కమిటీ ఎన్నికల బైలాపై కనీస అవగాహన లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు సత్తార్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో వచ్చి, ఎన్నికలయిన వెంటనే బిస్తరు సర్దేసే కేకే మైనార్టీల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మజీద్ కమిటీ ఎన్నికలు బైలా ప్రకారం మాత్రమే జరుగుతాయని గుర్తుంచుకోవాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓటెయ్యాలని అడుగుతున్న కేకే మహేందర్‌రెడ్డి 2004 నుంచి 2014వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ మైనార్టీలకు ఏం చేసిందో చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పాలనలో ప్రారంభించిన షాదీఖానలలో ఒక్కదానినైనా కాంగ్రెస్ పూర్తి చేసిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రూ.1.15కోట్ల నిధులతో షాదీఖానను అధునీకరించడంతో పాటు రూ.10 లక్షల సొంత నిధులతో మంత్రి కేటీఆర్ అవసరమైన సామగ్రిని సమకూర్చారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందని, ఆడబిడ్డల వివాహానికి రూ.లక్ష ఆర్థిక సహాయం, ఇమామ్, మౌలానాకు గౌరవ వేతనం ఇస్తున్నదని, వ్యాపారానికి ఆర్థిక సహకారంగా మైనార్టీ బంధును ప్రవేశపెట్టిందని, మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు అందించారని గుర్తు చేశారు. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు రఫీ, మహమూద్ మాట్లాడుతూ ముస్తఫా అనే వ్యక్తి మజీద్ కమిటీ ఎన్నికలో ఫేక్ సర్టిఫికెట్‌తో పోటీ చేశాడని ఆరోపించారు. దీనిపై తాము పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. ముస్తఫా సర్టిఫికేట్ ఫేక్ అని రుజువు అయిన తరువాతనే ఎన్నికల అధికారి ఎన్నిక చెల్లదని ప్రకటించారని తెలిపారు. ఇఫ్తార్ విందు ఖర్చు విషయంలో గోల్‌మాల్ చేశాడన్నారు. ముస్లింల ఇంటికి కేటీఆర్ రాలేదనడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు యూసుఫ్ అనారోగ్యంతో ఉన్నపుడు, అనేక సందర్భాల్లో ఆయా ముస్లింల నివాసానికి కేటీఆర్ వచ్చారని గుర్తు చేశారు. కేకే మహేందర్‌రెడ్డి, ముస్తఫా మాట్లాడుతున్న తీరు చూస్తుంటే తాటి చెట్టు కింద కూర్చుని పాలు తాగామని చెప్పినట్లుందన్నారు. ముస్తఫా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసి వేములవాడ ఇన్‌చార్జి ఇస్తే బీఆర్ఎస్‌లో పనిచేస్తానని తెలుపగా, వేములవాడ నాయకులు అతడొక దొంగ అని చెప్పడంతో ఆయన నిరాకరించారన్నారు. సిరిసిల్లకు వచ్చి బీఆర్ఎస్‌లో చేరుతాననగా క్రమశిక్షణ కలిగిన పార్టీలో దొంగను చేర్చుకోలేదన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అధ్యక్షుడిగా ఉన్న స్కాంగ్రెస్ పార్టీలో ముస్తఫాను చేర్చుకున్నారని విమర్శించారు. స్వార్థం కోసమే తప్ప ప్రజల కోసం ముస్తఫా పనిచేయడన్నారు. మరోసారి కేటీఆర్ గురించి మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. సమావేశంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ సలీం, యూసుఫ్, సయ్యద్ సోహైల్, అంజాద్, రఫియొద్దీన్ పాల్గొన్నారు.



ఉపసర్పంచ్ అశోక్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

## బీఆర్ఎస్‌లో చేరిన చంద్రగిరి ఉపసర్పంచ్

వేములవాడ రూరల్, నవంబర్ 17 : వేములవాడ మండలం చంద్రగిరి ఉపసర్పంచ్ పెండ్యాల అశోక్ కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ బూర వజ్రమ్మబాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ అశోక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షతులమై పార్టీలో చేరామని వెల్లడించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చల్మెడ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడ లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం శుభసూచకమని, కారు గుర్తు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, సర్పంచ్ రాసూరి రాజేశం, భాస్కర్, శ్రీనివాస్, తదితరులు పాలొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి.. బీఆర్ఎస్‌లో చేరి..



ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడతో కలిసి చాంద్‌నగర్‌కు చెందిన యువకులు

కోనరావుపేట, నవంబర్ 17: నిజామాబాద్ పరిధిలోని చాంద్‌నగర్‌కు చెందిన 20మంది యువకులు యూత్ అధ్యక్షులు సయ్యద్ చాంద్, సయ్యద్ మస్తాన్ అధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. వేములవాడ పట్టణంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఇక్కడ బడేమియా, యాకుబ్, సాబీర్ హుస్సేన్, షేక్ ఇమామ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- ఎస్పీ అఖిల్ మహాజన్
- పలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాల సందర్శన

ముస్తాబాద్, నవంబర్ 17: ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలో పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గూడెం, నామాపూర్, ముస్తాబాద్, పోతుగల్, బంధనకల్ ను సందర్శించి కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లాలో క్రిటికల్ గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్ల కు భద్రత కల్పించాలని చెప్పారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం సిద్దిపేట, సిరిసిల్ల జిల్లా సరిహద్దు ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లె ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని ఆదేశించారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు



ముస్తాబాద్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

## హోమ్ ఓటింగ్ నిబంధనల మేరకు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి
- 21 నుంచి 25 వరకు హోమ్ ఓటింగ్
- అధికారులకు ఓరియెంటేషన్ కార్యక్రమంపై శిక్షణ

కలెక్టరేట్, నవంబర్ 17: పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌ను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌పై కలెక్టరేట్‌లో అధికారులకు ఓరియెంటేషన్ ట్రైనింగ్ నిర్వహించగా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌పై అధికారులకు సూచనలు చేశారు. 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతంపై వైకల్యమున్న అభ్యర్థులకు కేంద్ర ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్దేశిత బృందాలు హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఓటింగ్ హక్కుకు అవకాశం కల్పిస్తాయని చెప్పారు. ఒక్కో బృందంలో పీవో, ఓపీవో, మైక్రో అబ్జర్వర్, పోలీసు సిబ్బంది వీడియోగ్రాఫర్ ఉంటారని చెప్పారు. అధికారిక వాహనంలో మాత్రమే సిబ్బంది వెళ్లి హోమ్ ఓటింగ్ విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉండి ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో గీతానగర్ జడ్పీహెచ్ఎస్, వేములవాడ నియోజకవర్గంలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ నెల 21 నుంచి 25 వరకు హోమ్ ఓటింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బందికి ఈ నెల 21, 22, 25 తేదీలో జరిగే ట్రైనింగ్ వేదికల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సర్వీసుల సిబ్బందికి ఈ నెల 25న రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో ఓటింగ్‌కు అవకాశం కల్పించామన్నారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసరెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌పై పీవోలు, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి లక్ష్మీరాజం, సీపీవో శ్రీనివాసచారి పాల్గొన్నారు.

### శిక్షణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కోసం ఉద్దేశించిన కేంద్రాలను కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శిక్షణకు వచ్చే పోలింగ్ సిబ్బందికి ఫెలిసిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి శ్రీనివాసచారి ఉన్నారు. అనంతరం సిరిసిల్ల తహసీల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలె ట్, హోమ్ ఓటింగ్‌పై సిరిసిల్ల రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్, సీపీవో శ్రీనివాసచారి, అధికారులతో చర్చించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ లింగంపల్లి సునిత, W/o తిరుపతి, R/o. H.No. 7-27/1, కొదురుపాక గ్రామం, బోయినపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెంబరు 695, దీని యొక్క విస్తీర్ణం 242 చ.గజాలు, దీని యొక్క సర్వే నంబర్. 321, R&R కాలనీ, కొదురుపాక గ్రామం, బోయినపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-11-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ఈస్కిల్ల లలిత, W/o రాజయ్య, R/o. రుద్రారం గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెంబరు 1016, దీని యొక్క విస్తీర్ణం 242 చ.గజాలు, దీని యొక్క సర్వే నంబర్. 397, సంకెపల్లి రెవెన్యూ గ్రామం, రుద్రారం గ్రామపంచాయతి, R&R కాలనీ, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-11-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ శ్యాగ మమత, W/o మల్లేశం, చిన్నలింగాపూర్ గ్రామం, నేరేళ్ళ పోస్ట్, తంగళ్ళపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన & రేకుల ఇల్లు H.No. 3-220, మరియు దీని యొక్క ఖాళీస్థలం కలిపి దీని యొక్క మొత్తం విస్తీర్ణం: 327.17 చ||గ||, చిన్నలింగాపూర్ గ్రామం, నేరేళ్ళ పోస్ట్, తంగళ్ళపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-11-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558